# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

సోమవారం 09 డిసెంబర్ 2024 , పేజీలు 03


## రైతుల ఖాతాలలో 14 కోట్ల 31 లక్షల రూపాయలు జమ

### - జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



**మంచిర్యాల,డిసెంబర్ 8, సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 315 వరి ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 14 కోట్ల 31 లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో నమోదు చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 315 కొనుగోలు కేంద్రాల ద్వారా 13 వేల 380 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, ఇందులో 2 వేల 23 మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం ఉందని, సంబంధిత 936 మంది రైతుల ఖాతాలలో 14 కోట్ల 31 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 14 రైస్ మిల్లులకు సి.ఎం.ఆర్. అనుమతులు జారీ చేయడం జరిగిందని, అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా అవసరమైన జాగ్రత్తలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

# జెండాలు ఏదైతేనేమి..?



# అజెండా అధికారంలో ఉన్న పార్టీయే

- ▶ పార్టీలు మారేది ప్రజల కోసమా...? పదవుల కోసమా..?
- ▶ ప్రజలు తిరస్కరించిన వారు పార్టీ పటిష్టతకు పనికి వస్తారా...?
- ▶ చేరికలో చూపుతున్న శ్రద్ధ ప్రజా సమస్యల పై లేదా..?

**ఆదిలాబాదు బ్యూరో.సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రంలో ఎన్నికలు జరిగి సంవత్సర కాలం పూర్తనప్పటికి ప్రజా సమస్యల పరిష్కారంలో నాయకులు శ్రద్ధ చూపడంలేదని ప్రజలు వాపోతున్నారు.ఎన్నికలలో ఓడిన ఇతర పార్టీలకు చెందిన నాయకలు గెలిచిన పార్టీలో చేరడంతో ప్రజలు జెండాలు ఏదైతేనేమి ..?అజెండా అధికారంలో ఉన్న పార్టీలో చేరడమే ముఖ్యమనే చందంగా ఆదిలాబాదు జిల్లాలో జరుగుతున్న సంఘటనలతో తేట తెల్లం అవుతున్నాయి.ఎన్నికలలో ప్రజల తిరస్కారానికి గురైనా వారిని అధికార పార్టీలో చేర్చుకోవడంతో పార్టీ పటిష్టతకు పరికి వస్తారా..?అని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఎన్నికలలో ఓటమి పాలైన నాయకులు అధికారంలో ఉన్న పార్టీలో చేరేది వారి స్వలాభం కోసమా..? ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కోసమా..? వారికే తెలియాలి.ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నాయకలు విఫలం కావడంతోనే ప్రజల ఆదరణకు దూరమయ్యారు.మరో సారి అధికార పార్టీలో చేరేది వారి స్వలాభం కోసమే అనే విషయాన్ని చేరికలు తేటతెల్లం చేస్తున్నాయి. (మిగితా 2లో)

# గురుకులంలో నీటి కటకట




- ◆ పేరుకే లేని శుద్ధ నీటి యంత్రాలు
- ◆ తాగడానికి బోర్ నీళ్లే దిక్కు
- - తిర్యాని గురుకులంలో 'గిరి'పిల్లల కష్టాలు...
- ◆ సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నించని అధికారులు
- ◆ అనారోగ్యాలకు గురైతే బాధ్యులెవరు..?

**తిర్యాణి, డిసెంబర్ 8, సూర్య మేజర్ న్యూస్**

తిర్యాని మండలంలోని గురుకుల పాఠశాలలో సమస్యలు రాజ్యం మేళుతున్నాయి.కనీస సౌకర్యాలు తీర్చుకోవడానికి సైతం సరిపడా నీటి వసతి లేక బాలికలు ఇబ్బందులను ఎదుర్కోంటున్నారు.అటువైపు చూసి సమస్యలు పరిష్కరించే నాధుడే కరువయ్యాడు అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ( వివరాలు 2లో )

### అవినీతికి పాల్పడుతూ

# దొరికిన వారిని కఠినంగా శిక్షించాలి



**నిర్మల్ డిసెంబర్ 8, సూర్య మేజర్ న్యూస్**

అవినీతికి పాల్పడుతూ అడ్డంగా దొరికిన వారిని కఠినంగా శిక్షించాలని సీసీఆర్ సీనియర్ సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట మాట్లాడుతూ ఒకే నెలలో మున్సిపల్,భూ సర్వే,మార్కెటింగ్ కార్యాలయాల్లో ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. అమాయక ప్రజల అవసరాలను అదనుగా తీసుకొని అవినీతికి పాలుపడుతున్నారని ఇలాంటి వారిని పట్టు కోవడమే కాకుండా ,పట్టుబడిన వారిని కఠినంగా శిక్షిస్తేనే మిగతా ఉద్యోగుల్లో మార్పు వస్తుందని ఆయన పేర్కొన్నారు.

## నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే పై విమర్శలు చేస్తే సహించేది లేదు

**బెల్లంపల్లి, డిసెంబర్ 8, సూర్య మేజర్ న్యూస్:**

పదేళ్ళు ఎమ్మెల్యేగా పనిచేసిన దుర్గం చిన్నయ్య తన హయాంలో నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఆదివారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు,టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ముచ్చర్ల మల్లయ్యలు మాట్లాడారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధేతప్ప చిన్నయ్య చేసింది షూన్యమన్నారు. మచ్చలేని ఎమ్మెల్యే గడ్డం వినోద్ పై దుర్గం చిన్నయ్య చేస్తున్న విమర్శలు అర్థరహితమన్నారు.బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ బీజేవైఎం నాయకుడు పట్టి వెంకటకృష్ణలు ఎమ్మెల్యే పై చేస్తున్న విమర్శలను ఖండిస్తున్నట్లు తెలిపారు. స్థాయిని మరిచి వారు విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటి వరకు 100 కోట్ల రూపాయలకు పైగా నియోజక వర్గంఅభివృద్ధికి ఎమ్మెల్యే గడ్డం వినోద్ నిధులు తీసుకు వచ్చి అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఈ విషయాన్ని గ్రహించాలన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎంపి నయీం,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిలుముల శంకర్,గెల్లి జయరాం యాదవ్, బండి ప్రభాకర్ యాదవ్,కంకటీ శ్రీనివాస్, మల్లారపు చినరాజం,జమ్మికుంట విజయ్ కుమార్,ఎండి ఒజియార్, తదితరులు పాల్గొన్నారు.



సూర్య


# గురుకులంలో నీటి కటకట



మండలంలోని చింతపల్లి పంచాయతీ పరిధిలోని నాయక గూడా గ్రామంలోని గుట్టకు అనుకొని ఉండగా అక్కడ పలుమార్లు బోర్ వెల్ వేసేందుకు ప్రయత్నించిన నీళ్లు పడడం లేదు. దీంతో పక్కనే ఉన్న నాయక గూడా గ్రామంలోని బోర్ వెల్‌కు మోటార్ బిగించి పైప్ లైన్ ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు. అయితే గురుకులంలో 550 మంది విద్యార్థులు విద్యనభ్యస్తుండగా వారికి బోర్వెల్ ద్వారా అందించే నీరు సరిపోవడం లేదు. దీనికి తోడు కరెంటు పోయిన సమయంలో నీటి సరఫరా లో అంతరాయం ఏర్పడుతుండడంతో విద్యార్థులు కాలకృత్యాలను తీసుకోవడానికి అష్ట కష్టాలు పడుతున్నారు. అంతేకాకుండా పాఠశాలలో ఆర్వో (నీటి శుద్ధి) ప్లాంట్ లేకపోవడంతో బోర్వెల్ నీటిని విద్యార్థులు తాగడానికి, కాళ్లకృత్యాలు తీర్చుకోవడానికి ఉపయోగిస్తున్నారు. నాయక గూడా గ్రామంలో రెండే బోర్వెల్ ఉండగా ఒక బోర్వెల్‌ను గురుకుల పాఠశాలకు వినియోగిస్తున్నారు దీంతో ఆ గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బోర్ వెల్ మరమ్మత్తులు గురైతే ఇబ్బందులు ఎదుర్కొంటామని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రభుత్వం గిరిజనుల విద్య పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు చెబుతున్న క్షేత్రస్థాయిలో విద్యార్థుల సమస్యల ను పరిష్కరించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

### మిషన్ భగీరథ నీరుతో

పాఠశాల గుట్టకు నిర్మించడంతో ఎన్ని బోర్లు వేసిన ఫలితం లేకపోవడంతో పాఠశాల ఆవరణంలో నీటి సంపు ఏర్పాటుచేసి భగీరథ నీరును అందులో నిలువ చేసి విద్యార్థులు రోజు వారి కార్యకలాపాలకు ఈ నీటికి వినియోగిస్తున్నారు. కానీ మిషన్ భగీరథ నీటి సరఫరా లో ఏదైనా సమస్య ఏర్పడిన, ఆదివారం వచ్చిన ఈ నీరు అందక విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

### లేని ఆర్వో వాటర్ ప్లాంట్

పాఠశాల నిర్మించినప్పటి నుండి శుద్ధ నీటి యంత్రాన్ని అధికారులు ఏర్పాటు చేయలేదు. దీంతో విద్యార్థులు బోర్ నీళ్లనే త్రాగుతున్నారు. దీంతో విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

### జనరేటర్ లేక విద్యార్థినిల అవస్థలు

అసలే పాఠశాలను గుట్ట సమీపంలో నిర్మించడంతో రాత్రి సమయాల్లో విద్యుత్ సరఫరాలో అంతరయం ఏర్పడినప్పుడు విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారు గతంలో పాఠశాలకు జనరేటర్ సౌకర్యాన్ని కల్పించాలని అప్పటి పాఠశాల ప్రధానో ఉపాధ్యాయులు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్య మాత్రం పరిష్కారం కాలేదు.



### పాఠశాలలో అనేక సమస్యలు

విద్యా సంవత్సరం ప్రారంభమై ఏడు నెలల కాలం గడుస్తున్నా ఉపాధ్యాయుల కొరత గురుకులని వేదిస్తుంది పాఠశాలలో బోధన సిబ్బందితో పాటు బోధనేతర సిబ్బంది కొరత ఉండడంతో గురుకులంలోని విద్యార్థుల విద్య అంతంత మాత్రంగానే కొనసాగుతుంది. దీనికి తోడు ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయుల పర్యవేక్షణ లోపం ఉండడంతో పరిసరాల అపరిశుభ్రత. భోజన విషయంలో సమస్యలు ఉన్నానని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు దీనికి తోడు ఈ మధ్యకాలంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ గా బాధ్యతలు స్వీకరించిన ఉన్నత అధికారి కూడా ఇదివరకు ఒకసారి కూడా తిర్యాని గురుకుల పాఠశాలను సందర్శించకపోవడంతో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి గురుకులంలో సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

---

# జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలి

## కామన్ విద్యావిధానం కోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమం

**- టీ ఎస్ యూ టీ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకట్**




**బెల్లంపల్లి,డిసెంబర్ 8,సూర్య మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న జాతీయ విద్యా విధానం 20-20 రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యూటీఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకట్ డిమాండ్ చేశారు. ఆదివారం బెల్లంపల్లి పట్టణంలోని తాపీ కార్మిక సంఘం భవనంలో ఏఆర్పాటు చేసిన టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఐదవ మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓ పి ఎస్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పరచాలని ఆయన డిమాండ్ చేశారు రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక దశాబ్దాలుగా పోరాడుతూ ఉపాధ్యాయ రంగంలో చేరిన ముద్ర వేసుకున్న సంఘం తమ దైన అన్నారు. తమ సంఘానికి ఉన్న సామాజిక స్పృహతో అనేక పోరాటాలు చేస్తూ ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షిస్తుందన్నారు. రాష్ట్రంలోని గురుకులాలు, కేజీవీబీ ల్లో ఎం టి ఎస్ అమలు పర్చాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోరాటాల గడ్డ బెల్లంపల్లిలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా మహాసభలు నిర్వహించడం స్ఫూర్తిదాయకమన్నారు. గురుకుల పాఠశాలలో ప్రభుత్వ మేనేజ్మెంట్ సమయపాలన ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు ప్రభుత్వం విద్యారంగానికి 30 శాతానికి పైగా నిధులు కేటాయించి విద్యా రంగ అభివృద్ధి పరచాలని డిమాండ్ చేశారు. బెల్లంపల్లి పట్టణంలో నిర్వహించిన జిల్లా 5వ మహాసభలు ఉపాధ్యాయుల ఐక్యతకు సంఘం బలోపేతానికి నాంది పలుకుతుందన్నారు. ఈ మహాసభలకు సంఘం జిల్లా అధ్యక్షుడు గుండారపు చక్రపాణి అధ్యక్ష వహించారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా ప్రైవేతీకరణ విధానాలను ఉపాధ్యాయులు ఐక్యంగా తిప్పికొట్టాలని సంఘం రాష్ట్ర కార్యదర్శులు వి.శాంత కుమారి,జీ.శ్రీధర్ లు పిలుపు నిచ్చారు. ఈ మహాసభల్లో డీ టీ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఏ. రమేష్, జెనరల్ సెక్రటరీ ఎం.జయకృష్ణ, ఉద్యోగుల సామాజిక న్యాయ వేదిక జిల్లా అధ్యక్షుడు రంగ రాజేశం,ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ కరీంనగర్ డివిజన్ సెక్రెటరీ రాందాస్,సంఘం జిల్లా నాయకులు కిరణ్,పీ నర్సయ్య,లావణ్య, బబిత, ఏ. రమేష్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు బి. శ్రీకాంత్, జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

# జెండాలు ఏదైతేనేమి..?

## అజెండా అధికారంలో ఉన్న పార్టీయే

మొదటి పేజీ తరువాయి..

### పార్టీ ఫిరాంపు దారులతో స్థానిక సమరంలో లబ్ధి చేకూరేనా...?

రానున్న స్థానిక సమరంలో పట్టు సాధించడంలో కోసం భారతీయ జనతా పార్టీ,బిఆర్ఎస్ నాయకులు పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్నారు.మరో వైపు అధికార కాంగ్రెస్ పార్టీ స్థానిక సమరంలో ఎక్కువ లబ్ధి పొందాలనే యోచనలో ఉన్నది.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఒక వసంతం పూర్తయిన సందర్భంగా వేడుకలను నిర్వహిస్తున్నది.

### హామీల అమలులో విఫలం అంటూ బిజెపి శ్రేణుల ఆరోపణలు..

భారత (తెలంగాణ) రాష్ట్ర సమితి తొమ్మిన్నర సంవత్సరాల కాలం అధికారంలో ఉన్నప్పటికి ఎన్నికలలో అనుకున్న స్థానాలను గెలుచుకోవడంలో విఫలం అయ్యింది.దీంతో బారాస పార్టీని కాదని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని కట్ట బెట్టారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం అయ్యిందని భారతీయ జనతా పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమాలను చేపడుతున్నారు.కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు తెలిజేయడంలో పాటు రానున్న స్థానిక సమరంలో పట్టు బిగించాలనే ప్రయత్నాలను ముమ్మరంగా చేస్తున్నారనే ప్రచారం జరుగుతున్నది.

### చేరికలలో చూపుతున్న శ్రద్ధ ప్రజా సమస్యల పై లేదా...?

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇతర పార్టీలకు చెందిన వారిని చేర్చుకోవడంతో చూపుతున్న శ్రద్దను ప్రజా సమస్యల పరిష్కారంలో చూపాలని ప్రజలు కోరుతున్నారు.ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నాయకులు చొరవ చూపక పోవడంతో స్థానిక నాయకుల పై ప్రజలు గుర్రుగా ఉన్నారు.రానున్న స్థానిక సమరంలో పట్టు సాధించాలంటే ప్రజా సమస్యల పై శ్రద్ద చూపాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# నేడు జైనూర్ లో సిసిఐ బంద్

**- మార్కెట్ శాఖ కార్యదర్శి ఇర్ఫాన్ అహేమద్ ఖాన్**

**జైనూర్ డిసెంబర్ 8 మేజర్ సూర్య న్యూస్**

జైనూర్ మండలం కేంద్రంలోని సోమవారం సిసిఐ బంద్ ఉంటుందని మార్కెట్ శాఖ కార్యదర్శి ఇర్ఫాన్ అహేమద్ ఖాన్ తెలిపారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ సిసిఐ పత్తి కొనుగులు నిల్పివెస్తున్నట్లు ఉన్నారు.వాతావరణం అనుకూలంగా లేనందువలన సోమవారం ఒక్క రోజు పత్తి నిల్పివేస్తున్నాట్లు తెలిపారు. తిరిగి మంగళవారం పత్తి కొనుగోలు ప్రారంభిస్తామని తెలిపారు. ఇట్టి విషయానికి రైతులు గమనించాలని కోరారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి

# రైతులను ఆదుకోవాలి

**- పిఎసిఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్**

**తిర్యాని డిసెంబర్ 8 సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండలంలో నిన్న కురిసిన భారీ వర్షానికి ప్యాడి సెంటర్లో వడ్లను ఉంచిన సుమారు 40 మంది రైతుల సంబంధించిన వరి ధాన్యం తడిసి ముద్దలు అయింది ఈ సందర్భంగా తిర్యాని పిఎసిఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్ ఆదివారం ఉదయంప్యాడి సెంటర్ ను పరిశీలించి రైతులను వివరాలాడికి తెలుసుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని తడిచిన ధాన్యంలో తేమశాతాన్ని లెక్కచేయకుండా పూర్తి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గంభీరావుపేట్ గ్రామపంచాయతీలో నిర్మించిన గోదం కు ర్యాంపు నిర్మించకపోవడం వల్లనే రైతుల వడ్లు తడిచిపోయాయని పేర్కొన్నారు. ర్యాంపు నిర్మించి రైతులను ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.



# బౌద్ధ మార్గంతో మానవ జీవనం సార్ధకమవుతుంది

## - భంతే సోమనాథ్ మహాథేరో

**వాంకిడి డిసెంబర్ 8,సూర్య లేజర్ న్యూస్**

వాంకిడి బుద్ధ భగవానుడు చూపిన బౌద్ధ మార్గంతోనే మానవ జీవనం సార్ధకమవుతుందని నాగ్పూర్ దీక్షభూమి భంతే సోమనాథ్ మహాథేరో సూచించారు. మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహారలో 1960 డిసెంబర్ 8వ తేదీన మొదటి సారి ధమ్మ దీక్ష ఇచ్చిన సందర్భాన్ని పుష్కరించుకుని ఆదివారం నిర్వహించిన ప్రవచన కార్యక్రమంలో భంతే పాల్గొని మాట్లాడారు. భగవాన్ బుద్ధుని తాత్విక సిద్ధాంతాల మూలాన భారతదేశంలో మానవులు శిలావంతులుగా మెలుగుతున్నారని అన్నారు. ప్రతీ ఒక్కరు కర్తవ్యంతో మెలగాలని, స్వార్ధం వల్ల ఆశాంతి పెరుగుతుందని, దయాగుణం వల్ల శాంతి విరజిల్లుతుందని సూచించారు. ఈ కార్యాక్రమంలో రాజూర పట్టణ నాయకులు రాజు జీవన్, నాగోరావు పెద్వాకర్, విలకబాయి ఉప్రె. జిల్లా, బౌద్ధ మహా సభ అధ్యక్షుడు అశోక్ మహెూల్కర్, మండల అధ్యక్షుడు జైరాం ఉప్రే,నాయకులు విజయ్,తిరుపతి,విశేష్, శ్యాంరావు, దుర్గం సునిల్, విలాస్, రాజేంద్రప్రసాద్, హంసరాజ్, జయంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చేక్కును పంపిణీ చేసిన పాల్వాయి సుధాకర్ రావు

**చింతలమానేపల్లి,డిసెంబర్8, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కర్జవెల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ చౌదరి కల్పన రంగన్న లకు అనారోగ్యం కారణంగా దావఖానలో ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా ఆదివారం 13500 రూ.ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పాల్వాయి సుధాకర్ రావు చేతుల మీదుగా చౌదరి రంగన్న తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నవోదయ విద్యాలయాల్లో నిర్మల్ జిల్లాకు నిరాశే మిగిల్చింది

## - డీసీసీ అధ్యక్షుడు కుచాడీ శ్రీహరి రావు

**నిర్మల్ డిసెంబర్ 8, సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నవోదయ విద్యాలయాల్లో నిర్మల్ జిల్లాకు నిరాశే మిగిల్చిందని నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు కుచాడీ శ్రీహరి రావు కేంద్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఒక్క నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయకపోవడం కేంద్ర ప్రభుత్వం అసమర్ధత కు నిదర్శనమే అన్నారు. ఇక్కడున్న బీజేపీ ఎమ్మెల్యే లు,ఎంపీలు కృషి చేయకపోవటమే ఉమ్మడి ఆదిలాబాద్ వెనుకబాటు తనానికి కారణమన్నారు. ఇప్పుడు తెలంగాణలో ఉన్న 9 నవోదయ విద్యాలయలు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసినవే అని శ్రీ హరి రావు గుర్తుచేశారు. ఇప్పటికైనా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు మరో రెండు నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని ఇక్కడున్న బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీ కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి జిల్లాకు న్యాయం చేయాలని సూచించారు. పదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న ఒక్క విద్యాలయం ఏర్పాటు చేయకపోవడం బీజేపీ ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. బీజేపీ ప్రభుత్వం విద్య వ్యవస్థను బలోపేతం చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు.



## వర్షానికి పొలంలో తడిచి ముద్దయిన వరి ధాన్యం

**చింతలమానేపల్లి,డిసెంబర్8,సూర్య మేజర్ న్యూస్**

మండలంలో అకాల వర్షం కురిసింది దీంతో రైతులు కళ్ళలో నిల్వచేసిన వరి ధాన్యం తడిసి ముద్దయింది. రైతులు లబోదిబోమంటూ పరదలు కప్పిన లాభం లేకపోయింది. వెంటనే అధికారులు స్పందించి తడిసిన వరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని వేడుకుంటున్నారు.



## కారు ఢీకొని ఒకరికి అదుపు తప్పి మరొకరికి తీవ్ర గాయాలు

**చింతలమానేపల్లి,డిసెంబర్ 8 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని గూడెం గ్రామానికి చెందిన బొయిరే భీమయ్య ద్విచక్ర వాహనంపై చిత్తం వైపు వస్తుండగా వెనకాల నుండి వస్తున్న మహారాష్ట్రకు చెందిన కారు ఢీకొట్టంతో రెండు కాళ్లు ఫ్రాక్చర్ అయ్యాయి. దీంతో క్షతగాత్రుని కుటుంబీకులు వెంటనే చికిత్స నిమిత్తం కాఘజ్ నగర్‌లోని ఓ హాస్పిటల్‌కు తరలించారు. ఢీ కొట్టిన కారు డ్రైవర్ గమనించకుండానే కర్జవెల్లి వరకు రాగా ఆ గ్రామానికి చెందిన కొందరు కారును వెంబడించి ఖర్జవెల్లి వద్ద ఆపి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అలాగే చింతలమానపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో రామగిరి వెంకటేష్ కుక్క అడ్డు రాగా అదృుతప్పి కింద పడడంతో కాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు తెలుపగా వెంటనే అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించారు.

# అసెంబ్లీ సమావేశాల్లోగా ఎస్సి వర్గీకరణ అమలు చేపట్టాలి

## - టీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మెన ధర్మయ్య



**కెరమెరి,సూర్య మేజర్ న్యూస్**

వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోగా ఎస్సి వర్గీకరణ అమలు చేయాలని టీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మన ధర్మయ్య అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆనంతరం, జనవరి 19న హైదరాబాద్ లో జరిగే మాదిగల మహా గర్జనకు సంభందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత ఆగస్టు మాసంలో ఎస్సి వర్గీకరణ న్యాయమైనదని సుప్రీం కోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పు నిచ్చిందని తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ముందే ఎస్సి వర్గీకరణ చేపట్టే బాధ్యత తమ ప్రభుత్వానిదని ప్రకటించినట్లు గుర్తు చేశారు. అవసరమైతే ప్రత్యేక ఆర్డినేన్స్ తీసుకొచ్చి జారీ చేసిన ఉద్యోగ నియమాలకు వర్తింప చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించినట్లు తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పునిచ్చి నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ వర్గీకరణ అంశం పై రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడమేంటని ప్రశ్నించారు. ఇచ్చిన మాటప్రకారం ఎస్సి వర్గీకరణ చేపట్టి ముఖ్యమంత్రి నిలబెట్టుకోవాలన్నారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టొద్దు అన్నారు. విదేశీ విదేశీ విద్యా పథకంలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 12 లక్షల రూపాయల అభయాసం పథకం వెంటనే అమలు చేయాలన్నారు. ఇందిరమ్మ గృహాలను అర్హులైన నిరుపేదలకుఅందజేయాలన్నారు. అసైన్డ్ భూములను రెగ్యులరైజ్ చేసి పట్టాలు ఇవ్వాలన్నారు. మాదిగ చర్మకారుల లీడ్ క్యాప్ భూములకు పరిరక్షించి, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరించాలనే డిమాండుత తోవచ్చే నెల 19న మాదిగల మహాగర్జను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోతిరుపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ సముద్రాల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మోతె లక్ష్మణ్, గోగర్ల అశోక్, మాజీ ఎంపిటిసి గోవర్ల రాజయ్య,తిరుసుల్లా సాయికుమార్, మహేష్, గంగాధర్, రాం చందర్, శ్రీకాంత్ వెంకటి, అజయ్,నగేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం కార్యవర్గం

# ప్రమాణ స్వీకారం

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని జనకాపూర్ పద్మశాలి సంఘం కార్యవర్గ ప్రమాణస్వీకారం ఆదివారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇరుకుల ఆంజనేయులు సమక్షంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం బలోపేతం చేసేందుకు క్షేత్రస్థాయి నుండే సంఘాలు ఏర్పాటు కావాలని అన్నారు. ఐక్యంగా ముందుకు వెళ్లాలని ఇందుకు కార్యవర్గ సభ్యులు అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కనకయ్య, శంకర్, మల్లయ్య, శ్రీకాంత్ ,లింగయ్య, భద్రయ్య, శ్యామ్, శైలేందర్, మహేష్, సత్యనారాయణ, రమేష్, వేణు ,భూదేవి ,శిరీష ,మనమ్మ తదితరులున్నారు.



## మబ్బులతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తప్పని తిప్పలు

**చింతలమానేపల్లి,డిసెంబర్ 8,సూర్య మేజర్ న్యూస్**

మండలంలో రవీంద్రనగర్-1, చింతల మానేపల్లి మండల కేంద్రాల్లో వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా పలువురు రైతులు వరి ధాన్యం విక్రయించేందుకు వరి కొనుగోలు కేందాల్లో ఇబ్బందులు పడుతున్నారు. రెండు, మూడు రోజులుగా మబ్బులు ఉండడంతో వరి ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయితే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే టార్పాలిన్లు ఇవ్వాల్సి ఉండగా రైతులకు టార్పాలిన్లు ఇవ్వడం లేదని, దీంతో తామే ఇళ్లల్లో నుండి తెచ్చుకుంటున్నామని రైతుల పేర్కొంటున్నారు.



## వాహనల తనిఖీ చేపట్టిన ఎస్సై

**చింతలమానేపల్లి,డిసెంబర్ 8 సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని శివాజీ చౌరస్తాలో ఎస్సై నరేష్ ఆదివారం వాహనాల తనిఖీ లు నిర్వహించారు. వాహనాలకు సంబంధించి ధ్రువీకరణ పత్రాలు లేని వారికి జరిమానా విధించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. వాహనదారులు వాహనాలకు సంబంధించి ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

